

అభివృద్ధి పనులు చేపట్టకపోవడం దారుణం : పితాని

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలో టిడిపి మద్దతుదారులైన సర్పంచులు ఉన్న గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం అధికార వైసిపి అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని మాజీ మంత్రి, టిడిపి నేత పితాని సత్యనారాయణ విమర్శించారు. మండలంలోని బిసి సెల్, తెలుగు యువత కమిటీల నియామక సమావేశం స్థానిక ఎస్‌ఆర్‌కె విల్లాలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరిపై గ్రామాభివృద్ధి బాధ్యత ఉంటుందని, టిడిపి మద్దతుదారులైన సర్పంచులపై అధికార పార్టీ ఎంఎల్‌ఎ వేధింపులు తగవని హెచ్చరించారు. సిఎం వద్దకు వెళ్లి నిధులు తీసుకురాలేని ఎంఎల్‌ఎ ఇక్కడ ఉన్నారని, ఇళ్ల స్థలాల్లోనూ పెద్దఎత్తున అక్రమాలు సాగాయని విమర్శించారు. పెనుగొండ సర్పంచిని అధికారులు సైతం అవమానించడం తగదని హెచ్చరించారు. కార్యక్రమంలో పెనుగొండ సర్పంచి శ్యామలా సోనీ, ఆచంట జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, నేతలు గంధం వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు

కొంతమందికే ఆసరా..!



స్వయం సహాయక సంఘాలకు మాన్యువల్ చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి (ఫైల్‌ఫోటో)

గత నెల 25న ఏలూరు జిల్లా దెందులూరులో వైఎస్‌ఆర్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కి ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ ఖాతాల్లో ఆసరా రుణమాఫీ సొమ్మును జమ చేయడం ప్రారంభించారు. అయితే ఇది జరిగి పది రోజులు గడుస్తున్నా జిల్లాలో పూర్తిస్థాయిలో స్వయం సహాయక సంఘాలకు సొమ్ము జమ కాలేదు. దీనికి అధికారులు సవాలక్ష కారణాలు చెబుతున్నారు. కొంతమందికే ఆసరా లబ్ధి చేకూరడంతో మిగిలిన సంఘాలు నిరీక్షిస్తున్నాయి.

మిగిలినవారికి తప్పని నిరీక్షణ

గత నెల 25న బటన్ నొక్కి ఆసరాను ప్రారంభించిన సిఎం జగన్

10 రోజులు గడిచినా ఖాతాల్లో జామకాని సొమ్ము

ప్రజాశక్తి - భీమవరం

గత టిడిపి ప్రభుత్వ హయాంలో స్వయంసహాయక సంఘాలు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని, అదీ నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని జగన్ పాదయాత్రలో మహిళలకు హామీ ఇచ్చారు. నవరత్నాల్లో భాగంగా ప్రతి మహిళా అధిక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఆసరా కార్యక్రమానికి వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా గత నెల 25న మూడో విడత ఆసరా రుణమాఫీ సొమ్మును ముఖ్యమంత్రి జగన్ స్వయం సహాయక సంఘాల్లో జమ చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఆసరా మూడో విడతలో జిల్లాలో 25,878 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,56,389 మంది సభ్యులకు రూ.266.67 కోట్లు లబ్ధి చేకూరనుంది. దీనికి సంబంధించిన మాన్యువల్ చెక్కును గత నెల 25న కలెక్టరేట్లో జిల్లాస్థాయి ఆసరా కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి స్వయం సహాయక సంఘాలకు అందించారు. అయితే రుణమాఫీ సొమ్ము ఇంకా పూర్తిగా సంఘాలన్నింటికీ పూర్తిస్థాయిలో అందలేదు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నిధులు విడుదల చేసి పది రోజులు గడిచినా లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ కాలేదు. ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు ఆర్భాటంగా సంబరాలు జరిపి నమూనా చెక్కులు అందజేస్తూ ప్రచారం చేస్తున్నారే తప్ప సొమ్ము మాత్రం బ్యాంకు ఖాతాల్లో పడటం లేదని పలు సంఘాల మహిళలు పెదవివిరుస్తున్నారు. అయితే సంఘాల బ్యాంకు ఖాతాలకు నగదు జమైనట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రతి మండలంలో ఆసరా సంబరాలు

ప్రతి మండలంలో ఆసరా సంబరాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. లబ్ధి పొందిన ప్రతి మహిళా ఇంటికి స్టిక్కర్ అంటించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో దీనికి సంబంధించి ప్రచార స్టిక్కర్లు, కరపత్రాలు సిద్ధం చేసి మండల మహిళా సమాఖ్య కార్యాలయాలకు, అక్కడి నుంచి ఆయా గ్రామాలు, వార్డులు, డివిజన్లకు సరఫరా చేశారు. గత నెల 25 నుంచి ఈ నెల 4 వరకు అన్ని మండలాల్లో ఆసరా సంబరాలు నిర్వహించారు. ఆసరా సంబరాలు పూర్తయిన తర్వాత ఆయా సంఘాల ఖాతాలకు నగదు జమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇదిలాఉంటే సంబరాలు పూర్తయిన చోట కూడా ఇంకా ఆయా సంఘాల ఖాతాలకు ఆసరా సొమ్ము జమకాలేదని పలువురు మహిళలు చెబుతున్నారు. ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరు కాళ్ల, ఆకివీడు, ఉండి మండలాల్లో ఒక సంఘానికి కూడా రుణమాఫీ సొమ్ము జమ కాలేదు. జిల్లావ్యాప్తంగా అనేక సంఘాలకు రుణమాఫీ నగదు జమ కాలేదని తెలిసింది. అయితే ఎన్ని సంఘాలకు నగదు జమ అయింది... ఇంకా ఎన్నింటికి జమకావాల్సి ఉందని కూడా అధికారులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వరుసగా ప్రభుత్వ సెలవులు, బ్యాంకు సెలవులు రావడం వల్ల చాలా మండలాల్లోని ఖాతాల్లో నగదు జమ కాలేదని, ఈ నెల 10లోగా అన్ని సంఘాలకు దశల వారీగా మూడో విడత నగదు జమవుతుందని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో ఆసరా మూడు విడతల్లో రూ.800.56 కోట్లు లబ్ధి

జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు అసరా రుణమాఫీ లబ్ధి మూడు విడతల్లో రూ.800.56 కోట్లు జరిగింది. మొదటి విడతలో 25,883 సంఘాలకు చెందిన 2,58,830 మంది సభ్యులకు రూ.266.71 కోట్లు, రెండో విడతలో 25,899 సంఘాలకు చెందిన 2,58,990 మంది సభ్యులకు రూ.267.18 కోట్లు లబ్ధి చేకూర్చిందన్నారు. మూడో విడతలో ఆచంట నియోజకవర్గంలో 4875 సంఘాలకు చెందిన 48,591 మహిళలకు రూ.49.10 కోట్లు, భీమవరం నియోజకవర్గంలో 2924 సంఘాలకు చెందిన 28,985 మహిళలకు రూ.28.94 కోట్లు, నరసాపురం నియోజకవర్గంలో 3243 సంఘాలకు చెందిన 31,408 మహిళలకు రూ.33.92 కోట్లు, పాలకొల్లు నియోజకవర్గంలో 2662 సంఘాలకు చెందిన 26,965 మంది మహిళలకు రూ.26.45 కోట్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 2897 సంఘాలకు చెందిన 28,483 మంది సభ్యులకు రూ.25.18 కోట్లు, తణుకు నియోజకవర్గంలో 4142 స్వయం సహాయక సంఘాలకు చెందిన 40,137 మంది సభ్యులకు రూ.41.42 కోట్లు, ఉండి నియోజకవర్గానికి సంబంధించి 5232 సంఘాలకు సంబంధించి 51880 సభ్యులకు రూ.62.63 కోట్లు మొత్తం జిల్లాలో 25,878 సంఘాలకు చెందిన 2,56,389 మంది సభ్యులకు రూ.266.67 కోట్లు లబ్ధి చేకూరింది.



ఢిల్లీలో నినదిస్తున్న సిఐటియు జిల్లా నేతలు

ఢిల్లీలో జిల్లా వాసుల గర్జన



ఢిల్లీలో ర్యాలీలో వ్యకాస జిల్లా నేతలు

ప్రజాశక్తి - భీమవరం

కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కార్మిక, కర్షక, ప్రజాసంఘాల నేతలు తరలి వెళ్లారు. మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో భాగంగా ఢిల్లీలో బుధవారం రాంలీలా మైదానంలో జరిగిన సభలో సిఐటియు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ, రైతుసంఘం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఆకుల హరేరాం, ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు, ఆయా సంఘాల నేతలు కట్రెడ్డి రామకృష్ణ, గొర్ల రామకృష్ణ, జె.వెంకటలక్ష్మి, పి.పద్మ, ఎస్.అసిరియ్య, నరాలశెట్టి రామకృష్ణ, బి.సూర్యచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో జిల్లా నుంచి వందలాది మంది పాల్గొన్నారన్నారు. తొలిసారిగా నాలుగు సంఘాల ఆధ్వర్యంలో మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన ర్యాలీ విజయవంతమైందన్నారు. రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన తేలుకుట్టిన దొంగల్లా మౌనంగా ఉండటం విచిత్రంగా ఉందన్నారు.

ఏలూరు జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నేతలు నినదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఇప్పటికైనా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు నుండి వ్యవసాయాన్ని మినహాయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం దారుణమన్నారు. అన్నదాతలకు పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, నేతలు అనుమోలు మురళీ, కొల్లి విజయభాస్కర రెడ్డి, పల్లపోతు రెడ్డియ్య, ఆవాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్

జిల్లాలో ఘనంగా జయంతి వేడుకలు


ప్రజాశక్తి - భీమవరం

మహనీయులు సాధించిన విజయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ చిన్న గ్రామంలో జన్మించి వివక్షత, అసమానతలు, సదుపాయాలులేని కాలంలో వారి పోరాట ప్రతిభతో అంచెలంచెలుగా ఎదిగి దేశ ఉప ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. జెసి జెవి.మురళి మాట్లాడుతూ ధైర్యంగా ముందుకొచ్చి పోరాడడం కొందరికే సాధ్యమన్నారు. వారిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒకరన్నారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, ఎంబిసి ఛైర్మన్ పెంద్ర వీరన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, డిఇఒ ఆర్.వెంకటరమణ పాల్గొన్నారు.



భీమవరం: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

తణుకు : ముఖ్యమంత్రి జగ్జీవన్‌రామ్ బాటలో నడిచి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ పార్క్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎంఎల్‌ఎ రాధాకృష్ణ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళు లర్పించారు.



తణుకు :జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేస్తున్న మంత్రి కారుమూరి

కాళ్ల:బాబూ జగ్జీవన్‌రామ్ దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలందించారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కొనియాడారు. వేంపాడులో జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఇర్రింకి పద్మావతి, భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.శోభారాణి, ఎంపిడిఒ జి.స్వాతి, తహశీల్దార్ కృష్ణారావు పాల్గొన్నారు.

భీమవరం : బడుగు బలహీనవర్గాలకు బాబు జగజ్జీవన్ రామ్ అందించిన సేవలు అమోఘమని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి కొనియాడారు. భీమవరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.గోపీమూర్తి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా బడుగు బలహీన వర్గాలకు ఆయన సేవ చేశారన్నారు. నలభై సంవత్సరాలకుపైగా వివిధ శాఖలకు క్యాబినెట్ మంత్రిగా చేసి పేదలకు విశేషసేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కుమార్ బాబి, రామకృష్ణ ప్రసాద్ రామ కృష్ణంరాజు, త్రిమూర్తులు, శ్యామ్యూల్‌రాజు, శ్రీనివాస్, గోవింద్, అబ్రహం స్వామి, మోహనరావు పాల్గొన్నారు.

ఆచంట : మహోన్నతుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కందరవల్లిలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎంఎల్‌ఎ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధనకు జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారాం పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్లకు ధీటుగా మహిళా మార్ట్‌లు

నరసాపురంలో జగనన్న మహిళా మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం

జగనన్న ఆసరా మహిళా మార్ట్‌ల ఏర్పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి.ప్రసాదరాజు అన్నారు. బుధవారం సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద ఆధునికీకరణ చేసిన డ్వాక్రా బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆసరా మహిళా మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఐఎఎస్, సెర్ఫ్ సిఇఒ ఎఎండి.ఇంతియాజ్, జిల్లా కలెక్టరు ప్రశాంతితో కలిసి ప్రభుత్వ చీఫ్‌విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ పూర్తిగా డ్వాక్రా మహిళలే యజమానులుగా జగనన్న ఆసరా మహిళా మార్ట్ పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేసిందన్నారు. వైఎస్‌ఆర్ జిల్లా పులివెందులలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్ విజయవంతమైందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో మొదటిసారిగా నరసాపురం నియోజకవర్గంలో తొలి మహిళా మార్టును ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. పట్టణ, గ్రామ మహిళా సమాఖ్యలో సభ్యులుగా ఉన్న మహిళలే జగనన్న మహిళా మార్ట్‌కు యజమానులన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ దీనికి అవసమైన సరుకుల సరఫరా కోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకునేందుకు మెప్మా, వెలుగు శాఖలు సహకరిస్తున్నాయన్నారు. సూపర్ మార్కెట్లకు దీటుగా జగనన్న మహిళా ఆసరా మార్ట్‌లు ఉంటాయన్నారు. నిర్వహణ కోసం సమాఖ్యలోని 10 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తుందని, సమాఖ్య మార్ట్‌లో 10 మంది సిబ్బందిని నియమించుకుంటుందని తెలిపారు. ఈ మార్ట్‌లు ఆరునెలల్లోనే లాభాల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. సెర్ఫ్ సిఇఒ ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పడి ఒక సంవత్సరం అయిన సందర్భంగా తొలిసారిగా తీర ప్రాంతంలో మహిళా మార్ట్ ఏర్పాటు చేయడం పట్టణ ప్రజలకే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి అవకాశం అని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో తణుకు, నరసాపురంలో మహిళా మార్ట్ లను పైలెట్ ప్రాజెక్టుగా మంజూరు కాగా తొలి ఆసరా మహిళా మార్టు నరసాపురంలో ప్రారంభించినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. నర్సాపురంలో 1914 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని, ఈ గ్రూపులకు సంబంధించి 19150 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఒక్కొక్క గ్రూప్ షేర్ ధనం రూ.2,110 వెచ్చించి రూ.30 లక్షలతో నరసాపురంలో మహిళా మార్టు ఏర్పాటు చేశారని ఆమె వివరించారు. ముఖ్యంగా చిన్న పట్టణాల్లో మహిళా సాధికారతకు భరోసా కల్పించేందుకు మహిళా మార్ట్‌లు దోహదపడతాయన్నారు. తొలుత జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రభుత్వ చీఫ్‌విప్, వి రాజశేఖర్, ఇంతియాజ్, పి.ప్రశాంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్‌ఎస్ వేణుగోపాల్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం.నాగలత, డ్వామా పీడీ రాజేశ్వర రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు

ప్రతిపక్షానికి లక్ష్యం లేదు : ఎంఎల్‌సి

ప్రజాశక్తి - ఆకివీడు

ప్రతిపక్షం ఒక లక్ష్యం లేకుండా పయనిస్తోందని వైసిపి నూతన ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ విమర్శించారు. శాసనమండలిలో విధాన సభల సమయాన్ని ప్రతిపక్షం వృథా చేస్తోందని తెలిపారు. స్థానిక సిఎం హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం మండలంలోని డ్వాక్రా గ్రూపులకు ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని 1,413 గ్రూపులకు రూ.16,39,35,840 ఆసరా చెక్కును అందజేశారు. పట్టణ ఛైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్‌సి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టినవి ఆశామాసీ పథకాలు కాదన్నారు. డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, ఉండి నియోజకవర్గ పరిశీలకులు రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ పార్టీలో పూర్తి సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల జిల్లా సమాఖ్య కమిటీ అధ్యక్షురాలు అరుణకుమారి, జిల్లా పరిషత్ సభ్యులు వేగేశ్న వెంకటరాజు (ఎండగండి శీను) మాట్లాడారు. కార్యక్రమంలో గాదిరాజు సుబ్బరాజు, ఎంపిపి కటారి రాజ్యలక్ష్మి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కట్టా పార్వతి, పాతపాటి సర్రాజు తనయుడు పాతపాటి శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. అనంతరం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మొగల్తూరు : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పేరుపాలెం నార్త్, పేరుపాలెం సౌత్, కెపిపాలెం నార్త్, కెపిపాలెం సౌత్, ముత్యాలపల్లి, మోడీ గ్రామాలకు చెందిన స్వయం సంఘాల సభ్యులకు వైఎస్‌ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పేరుపాలెం సెంటర్లో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావడానికి వైసిపి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు తిరుమాని విజయలక్ష్మి నరసింహం, కడలి సోంబాబు, అండ్ రాజ్ చల్లారావే, భుజంగరావు పాల్గొన్నారు.

క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సర్రాజు తనయుడు?

ప్రజాశక్తి - ఆకివీడు

క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాతపాటి సర్రాజు తనయుడు శ్రీనివాస వర్మను వరించనుందని సమాచారం. ఈ మేరకు ఆయన పార్టీ అధిష్టానానికి పూర్తి వివరాలు పంపించినట్లుగా పార్టీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పివిఎల్ నరసింహరాజు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం సిఎం హై స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం సభలో శ్రీనివాస్‌వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు కాబోయే కార్పొరేషన్ ఛైర్మన్ అని మాట్లాడారు. ఆ తరువాత నేతల సందేహాన్ని నివృత్తి చేస్తూ పూర్తి వివరాలు ప్రకటించారు. శ్రీనివాస్ వర్మ సంబంధించిన వివరాలను పార్టీకి పంపించారని త్వరలో ఆయనను ఛైర్మన్ పదవి వరించే అవకాశం ఉందని చెప్పడంతో అక్కడ వారి సందేహం తీరినట్లయ్యింది. వెంటనే అక్కడికక్కడే శ్రీనివాస వర్మకు అభినందనలు తెలిపారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంఎల్‌ఎ గ్రంధి, నేతలు

7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 7వ తేదీ నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక పక్క గడపగడపకూ తిరుగుతూనే, మరో పక్క ఈ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఈనెల ఏడో తేదీ నుంచి 14 రోజులపాటు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటుగా వారి సమస్యలను కూడా తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రికి నివేదికల రూపం లో అందిస్తామని తెలిపారు. ఏడో తేదీన పట్టణంలోని ఒకటో వార్డులో కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జెసిఎస్ కన్వీనర్లు కె. రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, నల్లం రాంబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - ఉండి

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన ప్రతి సచివాలయానికీ రూ.20 లక్షల నిధులు కేటాయించడంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టవచ్చని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. బుధవారం మహదేవపట్నం గ్రామాభివృద్ధికి కేటాయించిన రూ.20 లక్షలతో ఎస్‌సి కాలనీలో రెండు సీసీ రోడ్లు, బొక్కవారిపాలెంలో ఒక సీసీ రోడ్డు నిర్మించడానికి, తాగునీటి చెరువు అభివృద్ధికి పివిఎల్ నరసింహరాజు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం పివిఎల్ నరసింహరాజు మాట్లాడుతూ మహదేవపట్నం గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. మండలంలో ఎక్కువ అభివృద్ధి మహదేవపట్నం గ్రామంలోనే జరిగిన విషయం ప్రతి పౌరుడూ గుర్తుంచుకోవాలన్నారు. నూతనంగా ఉండి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మహదేవపట్నం గ్రామానికి చెందిన కడలి శ్రీనివాస్ నియామకం దాదాపుగా పూర్తయిందన్నారు. వైసిపి గ్రామ అధ్యక్షులు ముదునూరి సుబ్బరాజు మాట్లాడుతూ గ్రామంలో మూడు సీసీ రోడ్లకు భూమి పూజ, తాగునీటి చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, నాయకులు మద్దా అభిషేక్ రాజు, కడలి శ్రీనివాస్, గుత్తుల కృష్ణప్రసాద్, బాలం తులసి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న పివిఎల్ నరసింహరాజు



పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

ప్రజాశక్తి – గణపవరం

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లు పూర్తయిన పిల్లల వరకూ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కాశిపాడు ఆరోగ్య సహాయకులు నామారాజు అన్నారు. బుధవారం స్థానిక ఉప కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెలలో మొదటి బుధవారం, మూడో బుధవారం గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. గర్భిణులకు రెండు టిటి డోసు ఇంజక్షన్ తోపాటు 150 ఐరన్ మాత్రలు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం శివకుమారి, ఆశా వర్కర్లు వరలక్ష్మి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

పల్లెపాలెంలో అమ్మవార్ల జాతర

ప్రజాశక్తి – కాళ్ల

పల్లెపాలెం గ్రామంలో మారెమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజును సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి తిరుమాని మాగ్రాజు, తిరుమల శెట్టి భాస్కరరావు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వికలాంగులకు స్టీల్ క్యారేజ్‌లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి – భీమవరం రూరల్

మాజీ మంత్రి యర్రా నారాయణస్వామి జ్ఞాపకార్థం భీమవరం వెంకట్రామ టాకీస్ వద్ద గన్నాబత్తుల చిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులకు స్టీల్ క్యారేజ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మా కుటుంబానికి యర్రా కుటుంబానికి సత్సంబంధాలున్నాయన్నారు. పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడు యర్రా అని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులుగా కళాశాల అభివృద్ధికి యర్రా కృషి చేశారని, ఆయన జ్ఞాపకార్థం గన్నాబత్తుల చిన నాగేశ్వరరావు, గన్నాబత్తుల సత్యనారాయణ సౌజన్యంతో వికలాంగులకు స్టీల్ క్యారేజ్‌లు, పండ్లు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో భీమవరం వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ వడుపు గోపి, బిల్డర్ పుప్పాల శేషుబాబు, గన్నాబత్తుల ఫణి, సతీష్, పులపర్తి శ్రీను పాల్గొన్నారు.

'జగనన్నే మన భవిష్యత్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి – పాలకొల్లు

స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ 'జగనన్నే మన భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌సి కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద్ ప్రకాష్, సాల నర్సయ్య, మాజీ డిఎస్ఎంసి ఛైర్మన్ యడ్ల తాతాజీ పాల్గొన్నారు.

నేడు పలు చోట్ల ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి – పెనుమంట్ర

ఈ నెల 6వ తేదీన డ్వాక్రా మహిళలకు మూడు గ్రామాల్లో మూడో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు మార్టేరు, నెగ్గిపూడి, వెలగలేరు, సత్యవరం గ్రామాలకు సంబంధించి మార్టేరు రెడ్డి కళ్యాణ మండపంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఉదయం 11.00 గంటలకు ఆలమూరు, ఓడూరు, నెలమూరు, కొయ్యేటిపాడు, భట్లమగుటూరు గ్రామాలకు సంబంధించి ఆలమూరులో వేపచెట్టు వద్ద, మధ్యాహ్నం 3.0 గంటలకు పెనుమంట్ర, గరువు, వెలగలవారిపాలెం గ్రామాలకు సంబంధించి ఎంపిడిఒ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు తలెఇపారు. చెక్కులను ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అందజేయనున్నట్లు తెలిపారు

కాళ్లకూరు ఆలయ ఇఒగా అరుణ్‌కుమార్

ప్రజాశక్తి – కాళ్ల

కాళ్లకూరు గ్రామంలో ఉన్న స్వయంభూ వెంకటేశ్వరస్వామి ఆలయ ఇఒగా మోకా అరుణ్‌కుమార్ బదిలీపై రానున్నారు. సాధారణ బదిలీలో భాగంగా భీమవరం పట్టణంలో ఉన్న గునుపూడి –సోమేశ్వరస్వామి ఆలయంలో గ్రేడ్ –1 ఇఒగా పని చేస్తున్న మోకా అరుణ్ కుమార్ బదిలీపై కాళ్లకూరు వెంకటేశ్వరస్వామి ఆలయం ఇఒగా రానున్నారు. ఇక్కడ ఇఒగా పనిచేస్తున్న చాగంటి సురేష్ నాయుడు భీమవరం సోమేశ్వరస్వామి ఆలయ ఇఒగా బదిలీపై వెళ్లనున్నారు. ఆలయ ఇఒ చాగంటి సురేష్ నాయుడు రిలీవ్ కావాల్సి ఉంది. మోకా అరుణ్ కుమార్ ఆలయ ఇఒగా బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలి


ప్రజాశక్తి – నరసాపురం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు అఖిల భార సంఘాల జాతీయ నాయకులు పిలుపునిచ్చారని సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు తెలిపారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సిఐటియు బృందం పాల్గొంది. ఈ సభలో రైతు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు అఖిల భారత సంఘాల జాతీయ నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారని ముచ్చర్ల త్రిమూర్తులు ఢిల్లీ నుంచి తెలిపారు.

నేరాలు – ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి – పెనుగొండ



సంఘటనా స్థలంలో మహిళ మృతదేహం

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని నడిపూడి వద్ద ప్రధాన రహదారిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసురుమర్రు గ్రామానికి చెందిన ఇందిరా (50), ఆమె కుమారుడు ఇద్దరు కలిసి బైక్‌పై వారి బంధువులు ఇంటికి గుంపర్రు బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో నడిపూడి వద్దకు వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం వీరిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇందిరా తలకు బలమైన గాయం కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల సాగు చేస్తే చర్యలు

ప్రజాశక్తి – పెనుమంట్ర



బోరు తొలగిస్తున్న అధికారులు

నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల సాగు చేస్తే ఆయా రైతులపై తగు చర్యలు తీసుకుంటామని భీమవరం ఫిషరీస్ ఎడి ఎల్ఎల్ఎన్.రాజు అన్నారు. కర్రి రామ సుబ్బారెడ్డి పెనుమంట్రలో అనధికారికంగా రెండు ఎకరాల విస్తీర్ణంలో రొయ్యల సాగు నిమిత్తం ఉప్పునీటి బోరు వేశారు. దీంతో పక్క రైతు కాశీ విశ్వనాథ్ స్పందనలో ఫిర్యాదు చేశాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు బుధవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి రెవెన్యూ, పంచాయతీ ఆధ్వర్యంలో సీల్ వేశారు. ఈ సందర్భంగా అధికారి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులేకుండా ఉప్పునీటి బోర్లు వేసి రొయ్యల సాగు చేసే రైతులపై చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే బోరుకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వై.అప్పారావు, వీరవాసరం ఎఫ్‌డిఒ అశ్విని, పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, విఆర్ఒ ఖండవల్లి రాజు పాల్గొన్నారు.

7 నుంచి పాలకొల్లులో జాతీయస్థాయి నాటక పోటీలు

ప్రజాశక్తి – పాలకొల్లు



పాలకొల్లులో ప్రదర్శించిన నాటిక (ఫైల్‌ఫోటో)

సమాజాన్ని చైతన్యపర్చే ఏకైక సాధనం నాటకం. కళలకు పుట్టినిల్లు అయిన పాలకొల్లులో పాలకొల్లు కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జాతీయస్థాయి నాటక పోటీలు జరగనున్నాయి. స్థానిక అద్దేపల్లి గంగరాజు సత్రం ప్రాంగణంలో విన్నకోట వెంకటేశ్వరరావు కళావేదికపై పోటీలు నిర్వహించనున్నారు. పాలకొల్లు కళాపరిషత్ దాదాపు 14 సంవత్సరాలుగా నిర్విరామంగా పోటీలు నిర్వహిస్తోంది. ఇంటికో నటుడు, వీధికో నాటక పరిషత్ పాలకొల్లులో ఉండేవి. మహాత్మ మైత్రి బృందం, మైత్రి బృందం, సంగీత నాటక అడకాడమీ, దాసరి నారాయణరావు కల్చరల్ యూనిట్, లలిత కళాంజలి నాటిక అకాడమీ వంటి సంస్థలు నాటక పరిషత్తులు నిర్వహించి ఎందరో కళాకారులను ప్రోత్సహించారు. పాలకొల్లు నుంచి పినిశెట్టి శ్రీరామ్మూర్తి, దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, చలం, పద్మశ్రీ అల్లు రామలింగయ్య వంటి రంగస్థల నటులు పాలకొల్లు నాటకరంగం నుంచి సినీ రంగానికి వెళ్లి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. అదే స్ఫూర్తితో కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కళాపరిషత్ ఏర్పాటు చేసి పాలకొల్లు ప్రజలు, దాతల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు విజయవంతం కావడానికి కెవి.కృష్ణవర్మ మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, డాక్టర్ కెఎస్‌పిఎన్.వర్మ, మానాపురం సత్యనారాయణ, జక్కంపూడి కుమార్, విటాకుల వెంకటరమణ రావు, దాసరి నాని, రెడ్డి వాసు, కొణిజేటి గుప్తా, షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, నడపన శ్రీనివాస్, అంగర వీరభద్ర కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జిఎస్ఎన్ రవి విశేషంగా కృషి చేస్తున్నారు.

ప్రదర్శించే నాటికలు..

ఈ నెల 7న ప్రారంభోత్సవ సభకు ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారు. అదేరోజు రాత్రి శర్వాణి గిరిజన సాంస్కృతిక సేవా సమితి – బోరి వంక వారి 'కొత్త పరిమళం' నాటిక, శ్రీసాయి రాఘవేంద్ర మూవీ మేకర్స్ గుంటూరు వారి 'కెరటాలు' నాటిక ప్రదర్శించనున్నారు. 8వ తేదీ రాత్రి ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి 'ప్రక్షాళన' నాటిక, శ్రీ మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ చిలకలూరిపేట వారి 'మృత్యు పత్రం' నాటిక, అమృత లహరి, థియేటర్ ఆర్ట్స్ గుంటూరు వారి 'నాన్న నేను వచ్చేస్తా' నాటికలు ప్రదర్శించనున్నారు. 9వ తేదీ రాత్రి అరవింద ఆర్ట్ తాడేపల్లి వారి 'వెండి అంచులు' నాటిక అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి 'అతీతం' నాటికలు ప్రదర్శించనున్నారు. ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజాప్రతినిధులు, కళాకారులు హాజరుకానున్నారు.

ఘనంగా అల్లూరి జయంత్యుత్సవాలు

పోడూరు : జిన్నూరులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 125వ జయంత్యుత్సవాలు నెలనెలా ఒక గ్రామంలో భాగంగా మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ నార్త్ మాజీ శాసనసభ్యులు పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు, పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ నార్త్ మాజీ శాసనసభ్యులు పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాలు భీమవరంలో ప్రధాని మోడీ ఘనంగా ప్రారంభించగా, ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ పాలకొల్లు నియోజకవర్గంలో ప్రతినెలా ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు చేయడం అభినందనీయమన్నారు. సభకు ముందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. టిడిపి మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయభాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు, గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి వెంకటనరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

ప్రజాశక్తి – ఆకివీడు

సంఘసంస్కర్త, పోరాటయోధుడు జగ్జీవన్‌రామ్ అని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పట్టణ కార్యదర్శి తవిటినాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గండేటి ఈశ్వరరావు, బొర్రా శీను, బొక్క వర్మ, గేదెల ధనుష్, నాగమ్మ, రావులమ్మ, బొర్రా సత్యం, అనసూయ పాల్గొన్నారు.

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ది హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కారుమంచి జీవరత్నం ఆధ్వర్యంలో పేరుపాలెంసౌత్‌లో జగ్జీవన్‌రామ్‌నగర్ కాలనీలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కుమార్ మాట్లాడారు.

భీమవరం రూరల్ : టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన స్థానిక టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ యేసుపాదం, టిడిపి నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, గునుపూడి తిరుపాల్, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసిమ బేగం, ఎండి షబీనా, బి.పద్మ, మైలబత్తుల ఐజాక్ బాబు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

పెనుగొండ : పెనుగొండ పంచాయతీ ఆవరణలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సర్పంచి శ్యామల సోనియా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

ఆచంట : దళితుల వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆచంట సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆచంటలో ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి ఆధ్వర్యంలో తీన్‌మార్ వాయిద్యాలతో, ఆయన చిత్రపటాలతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోనిఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కందరవల్లి, కరుగోరుమిల్లి, బీమలాపురం, పెనుమంచిలి, ఆచంట వేమవరంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు.

తాడేపల్లిగూడెం : జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, భారతదేశ ఉప ప్రధానిగా, దళితులకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్ధనపల్లి కాశీ, అడబాల నారాయణమూర్తి, చాపల రమేష్, గుండెమోగుల సురేష్, అడపా ప్రసాద్, కేశవబట్ల విజయ్, అడబాల మురళి, గట్టిం నాని, వీర మహిళలు పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఎస్‌సి కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, గంధం సతీష్, వెంకట్రావు, పట్నాల రాంపండు పాల్గొన్నారు.

ఉండి : మండలంలోని పాందువ్వ గ్రామంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి ఆధ్వర్యంలో కార్యకర్తలు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు సిహెచ్.చిట్టిబాబు, ఎం.రామయ్య, ఎం.అర్జున్, సిహెచ్.చిన్న, పి.సుబ్రహ్మణ్యం, జి.పోతురాజు, జి.కాసులు పాల్గొన్నారు.

గణపవరం : మండలంలోని కోమట్లపాలెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కెవిపిఎస్ గణపవరం మండల కార్యదర్శి చిన్నం చిన్ననాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకట్రావు, ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.


పాలకొల్లు : పాలకొల్లు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వై.నామగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు షేక్ మహబూబా జానీ, బోనం వెంకట్రావు, కొలుకులూరి అర్జున్‌రావు, కాసు, పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని చించినాడ గ్రామం స్థానిక అరుంధతీపేటలో నిర్వహించిన సభకు మొమ్మిడివరపు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆచంట మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేతా సూర్యరావు, దేవ సుధాకర్, రుద్రరాజు చిన్నవర్మ, కానేటి బాలరాజు, తెన్నేటి సంపతరావు, ఐద్వా నాయకులు జిల్లెల్ల ప్రశాంతి, ముస్కూడి జయశ్రీ, చెట్టిమీ నాగమణి, వార్డు మెంబర్ తెన్నేటి స్టాలిన్, స్థానిక యువత నరసింహ, వెంకటస్వామి, విజయ్‌కుమార్, వాసు పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండలంలోని జుత్తిగా, పెనుమంట్ర గ్రామాల్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. భట్లమాగుటూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో జయంతి కార్యక్రమం నిర్వహించారు.

గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

ప్రజాశక్తి – భీమవరం రూరల్



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

పెరుగుతున్న గృహ నిర్మాణ సామగ్రి ధరలకు అనుగుణంగా జగనన్న గృహ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలని, టిడ్కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. భీమవరం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కోనాల భీమారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 35 లక్షల మందికి ఇళ్లు ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గృహ నిర్మాణానికి కేవలం రూ.1.80 లక్షలే కేటాయిస్తుందన్నారు. దీంతో 80 శాతానికి పైగా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గృహ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలని, ఇసుక సిమెంట్, ఐరన్ ఉచితంగా అందించి లబ్ధిదారులను ఆదుకోవాలని భీమారావు కోరారు. 90 శాతం నిర్మాణ పనులు పూర్తయిన టిడ్కో గృహాల మిగిలిన పది శాతం నిర్మాణ పనులు పూర్తిచేసి విద్యుత్, నీళ్లు, రోడ్లు, డ్రెయినేజీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలని కోరారు. రూ.వేల కోట్లు వెచ్చించి నిర్మించిన టిడ్కో గృహాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, తక్షణమే లబ్ధిదారులకు అందించాలని భీమారావు కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ టిడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకు అధికారులు వాయిదాలు కట్టమని ఒకపక్క నోటీసులు ఇస్తున్నా రన్నారు. ఇప్పటివరకు ఇళ్లు కేటాయించకుండా బ్యాంకు అధికా రులు నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.రంగారావు మాట్లాడుతూ పెరిగిన గృహ నిర్మాణ సామగ్రి ధరలతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలు సరిపోక లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు సనపల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్, రైతు నాయకులు పూసపాటి వెంకట్రామరాజు, సిపిఐ నాయకులు కోన గొల్లయ్య, నాగిడి శాంతమూర్తి, తమరాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 1-28/GGMP-Grant, GGMP-Mpl.Funds, CMDF - Grant & General / 2023-24, Dated. 04-04-2023.

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing CC Drains, Improvement to the Fire Station Center, Construction of Multipurpose Community Halls, Providing Borewells, Construction of Shed for Office Room Hindu Burial Ground, Providing Bathing Ghats, Minor Repairs to NTR Park, Improvement of Burial Grounds, Establishment of R.O. Based Water Plant, Providing of Pole painting for existing center lighting poles, High Mast Poles, Mini High Mast Poles, Flyovers and on Bridges, Providing Minor Repairs, Clip Art, Lettering and Painting on Foot over bridges, Dividers and Desilting of Drains for various places in Municipal Corporation, ELuru"** Total No. of works is **28** with an amount of Rs. **227.88** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 06-04-2023. Last date of receipt of tenders is 13-04-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER,** MUNICIPAL CORPORATION, ELURU

NAME CHANGE

I, KOYYANA VARA PRASAD, S/o. KOYYANA NAGESWARA RAO, D.No. 15-1-16/1, Ward-23, Near Bhashyam School, Roypeta, Narasapuram - 534275, W.G.Dist., A.P. have changed My Name from **KOYYANI VARA PRASAD** (Old Name) to **KOYYANA VARA PRASAD** (New Name). Hence after all my documents and correspondence will be continue with my New Name **KOYYANA VARA PRASAD**

In the Court of the Senior Civil Judge, Bhimavaram
I.P. No. 3/2021

Between:
Petitioner : Donga Venu
&
Respondents :
Brahmana Palli Dattu & Others

2nd Respondent: The Manager, Eye Finance Company, Kudakuda Road, Opp to: Govt. Boys High School, Suryapeta, Suryapeta Mandalam, Suryapeta Dt., T.S., (SSCJC).
4th Respondent: Surampudi Prabhakar, S/o. not known, age 45 years, C/o. Ganesh Fashions, Opp to: T.S. RTC Bus Stand, Sagar Road, Miryalaguda, Nalgonda Dt., T.S (SSCJC)

పై నంబరు అమలు గ్రంథంలో 2, 4వ రెస్పాండెంట్లకు I.P. Notice లు అనేక పర్యాయములు Regd. Post ద్వారాను, శ్రీ కోర్టు వారి ద్వారాను పంపించినను 2, 4 రెస్పాండెంట్లు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోవడం లేదు. కాబట్టి 2, 4వ రెస్పాండెంట్లుకు I.P. నోటీసులు అమలు నిమిత్తం **ది. 10-04-2023న వాయిదా అయి ఉన్నది. సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును యిందు మూలముగా తెలియపర్చడమైనది.

SAMBRANI VENKATA SATYANARAYANA
భీమవరం Advocate, Bhimavaram
04-04-2023 Cell: 9949002289

మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 722/2022
ఓ.ఎస్.నెం. 279/2015

బిట్వీన్:
భీమవరపు సురేష్ కుమార్ ...వాది
మరియు
కర్నాటి కాంతమ్మ వగైరాలు ...ప్రతివాది
టు:
ఆర్–8: గండికోట నితిన్ కుమార్, తండ్రి: (లేటు) శ్రీనుబాబు, డో.నెం. 28-3-160/2, ఫిరంగుల దిబ్బ, 24వ డివిజన్, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఆర్–9: పోట్రు జయలక్ష్మి, భర్త: (లేటు) దుర్గారావు, డో.నెం. 28-3-160/3, ఫిరంగుల దిబ్బ, 24వ డివిజన్, ఏలూరు, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో మిమ్ముల్ని చనిపోయిన 3వ ప్రతివాది అయిన గండికోట శ్రీనుబాబు గారి వారసులుగా చేర్చమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున మీకు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు మీకు ఈ పత్రికా ముఖంగా నోటీసు అమలుకు ఆర్డరు అయి ఉన్నది. కావున వాయిదా తేదీ **ది.10-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి** ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **హాజరవగలరు.** లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

జి.వి.నాగేశ్వరరావు
వి.అమర్‌శ్రీనివాస్
న్యాయవాదులు, ఏలూరు.

IN THE COURT OF THE XXIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA
O.S.NO. **438** OF **2019**

Between :
M/s. Aurobindo Pharma Ltd. ... Plaintiff
AND
K. Manikantha & Others ... Defendants
To,
1) K. Mani Kantha S/o. K. Venkat Rao, R/o. H.No. 5-227, Opp. Govt. High School, Peddevam, Tallapuedi Mandal, West Godavari Dist. - 534340.
2) K. Vasavi D/o. Venkata Narendra Murthy, R/o. H.No. 1-22-4, Bramhin Street, Prakkilanka, Tallapudi, West Godavari Dist. - 534340.
... Defendant No.1and 3

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **19-04-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failling which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)
K. Venugopal Reddy
Advocate
4-92/2/A, Ist Floor, Opp. Meeseva & GHMC, Chandanagar, Hyderabad-500 050.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2347of 2019

Between:-
Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad rep.by its Sr. Manager & Authorized Officer, **...Plaintiff**
A n d
Sri.Bapi Reddy, **...Defendant**
To
Sri.Bapi Reddy, S/o. Venkata Reddy, Aged about 46 Years, Occ:Business, R/o.Medicherla Village, Ranga Puram Post, Lingapalem Mandal, West Godavari District, Andhra Pradesh-534462.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,49,988-12ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 743 of 2020

Between:-
Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad rep.by its Sr. Manager & Authorized Officer, **...Plaintiff**
A n d
Sri.K.Pradeep Kumar, **...Defendant**
To
Sri.K.Pradeep Kumar, S/o.K.Kumar Babu, Aged about 45 Years, Occ:Doctor, R/o.Duplex H.No.04, Mini Byepass Road, KK Raju Green City, Near Water Tank, Eluru, West Godavari, A.P-534001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,78,769-44ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 19-04-2023.

In case of your failure to attend before the Court on 19-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 723/2022
ఓ.ఎస్.నెం. 279/2015

బిట్వీన్:
భీమవరపు సురేష్ కుమార్ ...వాది
మరియు
కర్నాటి కాంతమ్మ వగైరాలు ...ప్రతివాది
టు:
ఆర్–8: గండికోట నితిన్ కుమార్, తండ్రి: (లేటు) శ్రీనుబాబు, డో.నెం. 28-3-160/2, ఫిరంగుల దిబ్బ, 24వ డివిజన్, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఆర్–9: పోట్రు జయలక్ష్మి, భర్త: (లేటు) దుర్గారావు, డో.నెం. 28-3-160/3, ఫిరంగుల దిబ్బ, 24వ డివిజన్, ఏలూరు, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో మిమ్ముల్ని చనిపోయిన 3వ ప్రతివాది అయిన గండికోట శ్రీనుబాబు గారి వారసులుగా చేర్చమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున మీకు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు మీకు ఈ పత్రికా ముఖంగా నోటీసు అమలుకు ఆర్డరు అయి ఉన్నది. కావున వాయిదా తేదీ **ది.10-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి** ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **హాజరవగలరు.** లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

జి.వి.నాగేశ్వరరావు
వి.అమర్‌శ్రీనివాస్
న్యాయవాదులు, ఏలూరు.